355)సామంతం/శంకరాభరణం

****************************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు (ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)

*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

****************************************************************************************************

ప|| ఆనతియ్యగదవే అందుకే కాచుకొన్నాడను |
పూనుక నీవెంతనేర్పరివైనా భువి మనసుపేదను నేను ||

చ|| కొలిచేమనేబంట్లు నీకు గోటానగోట్లు గలరు నిన్ను |
దెలిసేమనేజ్ఞానులు తెందేప లున్నారు |
తలచి వరములడిగేవారలు తలాపెంట్రుకలందరు వారె |
యిల సందడిలో నాకొలువు యెటువలె నెక్కీనో ||

చ|| పనులకు బాల్పడినవారు బ్రహ్మాదిదేవతలట |
వినుతులు సేయదొడంగినవె వేదరాసులట |
మునుకొని ధ్యానించువారు మునులెందరైనా గలరట |
వినయపునామనవిసనవులకు వేళ లెపుడు గలిగీనో ||

చ|| వున్నతితోడుత నిన్ను మోచుటకు వున్నారు గరుడడు శేషుడు నీకు |
అన్నిటాను నీకాగిటిలోపల నలరీ నలమేల్మంగ |
యెన్నగ శ్రీవేంకటేశా నన్నును యేలితి వింతటిలోనె |
పన్నిననామొక్కులు నీకేబాగుల జేరీనో ||